# పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

## కలెక్టర్ హరి చందన దాసరి

నల్లగొండ జనవరి 20 (వాయిస్ టుడే) వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టణ నియోజకవర్గం కు జరుగుతున్న ఉపఎన్నికలలో అర్హులైన పట్టబదులు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి కోరారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టణ నియోజకవర్గం కు సంబంధించి ఓటర్ జాబితా తాజాగా రూపొందించడం జరుగుతుందని అన్నారు. గత ఎన్నికల్లో ఓటరుగా నమోదైన వారు కూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఒకటి 1-1-2023 కంటే( 3) సంవత్సరాలకు ముందు అంటే ఒ1- 11-20 20 నాటికి డిగ్రీ ఉత్తీర్ణత చెందిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. స్థానికంగా నివాసం ఉన్నవారై ఉండాలని కోరారు. పట్టభద్రుల నియోజకవర్గకు సంబంధించి దరఖాస్తులను ఆర్డిఓ ఆఫీస్, తహసిల్దార్ కార్యాలయాల్లో స్వయంగా గాని ceotelangana.co.in అనే వెబ్సైట్లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని అమే కోరారు.



ఈ దరఖాస్తులను ఫిబ్రవరి 6వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు, ఫిబ్రవరి 24వ తేదీ నాడు ముసాయిదా ఓటర్ జాబితా ప్రచురించనిన్నట్లు తెలిపారు. అదేవిధంగా ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు ఉన్నట్లయితే ఫిబ్రవరి 24వ తేదీ నుండి మార్చి 14వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు, మార్చి 29 వరకు పరిశీలించి, ఏప్రిల్ 4వ తేదీన తుది జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు

ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 12 8 3 2 దరఖాస్తులు వచ్చినట్లు ఆమె వివరించారు. మొత్తం గ్రాడ్యుయేట్ నియోజకవర్గం అన్ని జిల్లాలు కలిపి 77 57 9 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. ప్రత్యేక ఓటర్ జాబితా ఓటర్ సవరణ 20 24 లో భాగంగా పార్లమెంటుకు జరగనున్న సాధారణ ఎన్నికలలో ఓటరుగా నమోదు చేసుకున్నందుకు 14 సంవత్సరాలు నిండిన వారు జనవరి 22 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈనెల 20 21వ తేదీలలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో జిల్లా వ్యాప్తంగా స్పెషల్ క్యాంపియన్ నిర్వహిస్తున్నట్లు,పోలింగ్ కేంద్రాలలో బిఎల్ఓ లు అందుబాటులో ఉంటారని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 8వ తేదీన జాబితా విడుదల చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదన కలెక్టర్ జే శ్రీనివాస్ కలెక్టర్ ఏవో మోతిలాల్ సూపరింటెంట్ కృష్ణమూర్తి ఎలక్షన్ డి టి విజయ్ తదితరులు పాల్గొన్నారు.



వికసిత్ భారత్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి ఎయిమ్స్ ఆస్పత్రి విచ్చేసినటువంటి కేంద్ర మంత్రివర్యులు ఆర్పి సింగ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరిస్తున్న రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి తదితరుల దృశ్యం.

– భువనగిరి( వాయిస్ టుడే ప్రతినిధి)

## పాల్వంచలో బేటి పడావో బేటి బచావో కార్యక్రమం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ఈనెల 24వ తేదీ అంతర్జాతీయ బాలికల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం మాచారెడ్డి మండలం పాల్వంచ గ్రామంలో గ్రామసభ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర సిబ్బంది సౌందర్య మాట్లాడుతూ బాలికను రక్షిద్దాం బాలికను చదివిద్దాం అనే నినాదంతో ఈ కార్యక్రమంలో బాలికలకు ఎడ్యుకేషనల్,హెల్త్,విమెన్ ఎంపవర్మెంట్,జెండర్ ఈక్వాలిటీ,బాల్య వివాహాలు, స్కిల్ డెవలప్మెంట్,బి బి బి పి స్కీమ్స్ గురించి అవగాహన, మహిళా సాధికారత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శోభారాణి, గ్రామ సర్పంచ్ సునీత నారా గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ జితేందర్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి సంతోష్, అంగన్వాడీ టీచర్స్,వివో లు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తా

### నియోజకవర్గ ఎమ్మెల్యే రామారావు పటేల్



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 20: నిర్మల్ జిల్లా బాసర మండలంలోని కౌట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 19 లక్షల 50 వేల నిధులతో ఇటీవలే నిర్మించిన అదనపు తరగతి గదులను స్థానిక శాసనసభ సభ్యుడు పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..పాఠశాలలో తరగతుల నిర్వహణకు అదనపు గదులు సంతోషించదగ్గ విషయమన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారికి అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించి 100% ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళిక రూపొందించుకోవాలని అధ్యాపక బృందానికి సూచించారు. ఆ తరువత ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం 16 లక్షల నిధులతో నిర్మించగా ప్రజలు అనారోగ్య బారినపడ్డ రోగులకు దూర ప్రాంతాలకు వెళ్లకుండా గ్రామంలో వైద్యం అందిచలి అని సిబ్బందికి సూచించారు. అనంతరం సీసీ రోడ్ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఇందులో బాసర మండల జడ్పిటిసి వసంత రమేష్, ఎంపీపీ సునీత విశ్వనాథ్ పటేల్, ఎంపిటిసి బాబురావు, సర్పంచ్ మధు పటేల్,స్థానిక ప్రజా ప్రతినిధులు పలు గ్రామాల ఎంపీటీసీలు జడ్పిటిసి లో సర్పంచులు బిజెపి మండల అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

## సమీక్ష సమావేశంలో మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 20: ముధోల్ నియోజకవర్గం లోమాజీ శాసనసభ్యుడు జీ విఠల్ రెడ్డి అధ్యక్షతన భైంసా పట్టణం లో ముధోల్ మండల BRS పార్టీ కార్యకర్తల విశ్రుత స్థాయి సమావేశం జరిగినది. పరాజయం పొందామని అధైర్య పడవద్దు అందరూ కలిసి కట్టుగా ఉందాం ప్రజల్లో పోదాం ప్రజల సమస్యలను ఎప్పటి కప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుక పోయి పరిష్కారం కొరకు పోరాడుదాం అని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర బాయి రాజన్న,ముధోల్ మండల పార్టీ అధ్యక్షులు అఫ్రోజ్ ఖాన్, మండల సీనియర్ నాయకుడు సురేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, మాజీ ప్రెసిడెంట్ యాజాజ్ ఉద్దీన్ ,పోతన్న యాదవ్ ముధోల్ మాజీ సర్పంచ్ అనిల్, మండల వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి సర్పంచ్ లు ఎంపీటీసీ లు మండల ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు మురళి గౌడ్, రమేష్ సెట్ ఫారుక్ అహ్మద్, అసిఫ్ పోతారెడ్డి పాల్గొన్నారు.

## సమావేశానికి అధికారులు సకాలంలో హాజరు కావాలి: జిల్లా కలెక్టర్



కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి,జనవరి20,వాయిస్ టుడే : ఫొటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024లో కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలకు ఓటరు జాబితా పరిశీలకులుగా నియమించబడిన ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి బి. భారతి లక్పతి నాయక్ ఈ నెల 21న ఉదయం 10.30 గంటలకు మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో నిర్వహించనున్న సమావేశానికి హాజరు అవుతున్నారని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు శనివారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశానికి కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు, బూత్ స్థాయి అధికారులు హాజరు అవుతారని, ఈ క్రమంలో జిల్లాకు చెందిన అధికారులు తమ ప్రగతి నివేదికలతో సకాలంలో సమావేశానికి హాజరుకావాలని తెలిపారు.

## కూతురు కనిపించడం లేదని తల్లిదండ్రుల ఫిర్యాదు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) తమ కూతురు కనిపించడం లేదని అంద్రాసి అనిత తల్లిదండ్రులు శనివారం కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు ఎస్హెచ్ఓ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. తేదీ 19.1.2024 కామారెడ్డి గోసంగికాలనికి చెందిన అంద్రాసి అనిత, వయస్సు 19 సంవత్సరాలు అను ఆమె ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్ళిపోయింది. ఇట్టి విషయంలో ఆమె తల్లి తండ్రులు ఆమె గురించి చుట్టుపక్కల, తెలిసిన వారి వద్ద వెతికినా కూడా ఆమె ఆచూకీ లభించలేదనీ. ఆమె తల్లిదండ్రులు శనివారం పోలీస్ స్టేషన్కు వచ్చి ఆమె కనబడలేదు అని చెప్పి దరఖాస్తు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఇంటి నుండి వెళ్ళినప్పుడు ఈమె బ్లూ కలర్ టాప్, తెలుపు రంగు లెగిన్ ధరించి ఉందనీ. ఎడమ చేతిపై అమ్మానాన్న అక్షరాలతో పచ్చబొట్టు కలదన్నారు. ఆమె ఫోన్ స్విచాఫ్ అయి ఉంది. ఈమె ఆచూకీ ఎవరికైన తెలిసినచో కామారెడ్డి పోలీస్ స్టేషన్కు తెలియజేయగలనీ ఎస్ హెచ్ ఓ ప్రజలను కోరారు.



## మహిళా సంఘాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి: భైంసా ఎంపీపీ

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 20: భైంసా పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో మహిళా సంఘాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు భైంసా ఎంపిపి అబ్దుల్ రజాక్ అన్నారు. నూతనంగా ఎన్నికైన ఎంపీపీని భైంసా ఐకెపి కార్యాలయంలో సన్మానించిన సందర్భంగా ఆయన మాట్లాడారు ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ సహకారంతో భైంసా మండలాన్ని దశలవారీగా అభివృద్ధి పరుస్తానన్నారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేయాల్సిందిగా సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం లక్ష్మణ్, సీసీలు భీమ్రావు, లక్ష్మణ్, లావణ్య, అకౌంటెంట్ సిందే లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ మున్సిపల్ కార్మికులు వివిధ సంఘాల నుంచి CITUలో చేరిక

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 20: నిర్మల్ జిల్లా లోని గాంధీ పార్క్ మున్సిపాలిటీ సమావేశం కి ముఖ్య అతిథిగా హాజరైన సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెనసురేష్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లా కేంద్రం లోని మునిసిపల్ కార్మికులు 64 మంది CITU సంఘంలో చేరడం జరిగింది.వీరికి బొమ్మెన.సురేష్ కండువ కప్పి ఆహ్వానించడం జరిగింది.మునిసిపల్ ఏర్పడిన తర్వాత మొట్ట మొదటి సరి సంఘం ఏర్పాటు చేసిన వారి యొక్క సమస్యలు జీతాలపై పోరాటం నిర్వహించి విజయం సాధించిన ఘనత CITUకు నఉంది. CITU పోరతలతో సమస్యలు సాధ్యమైతుంది అని CITU సంఘంతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతుంది అని వివిధ సంఘాల నుంచి CITU లోకి 64 మంది చేరడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో GO 60, ప్రకారము బేసిక్ సాలరీ, మునిసిపల్ 16600 కేటగిరి వైజ్ గా కార్మికులకు వేత్తనాలు అమలు చేయాలి . సుప్రీంకోర్టు గైడ్లెన్స్ ప్రకారం కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ESI, PF సౌకరం కల్పించాలి, ID కార్డ్ ఇవ్వాలి,యూనిఫామ్ ఇవ్వాలి. సెలవులతో కూడిన వేతనం ఇవ్వాలి. డిమాండ్ చేశారు.



## నేషనల్ లెవెల్ ఎంట్రెన్స్ టెస్ట్‌లో సత్తాచాటిన సిఓఈ విద్యార్థులు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి జనవరి 20 (వాయిస్ టుడే) : అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీ (ఎపియు)-బెంగుళూర్ డిశంబర్ 24న జాతీయ స్థాయిలో నిర్వహించిన ఎంట్రెన్స్ టెస్ట్ లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ(సిఓఈ),బెల్లంపల్లి విద్యార్థులు ఆరుగురు ఇంటర్వ్యూకు అర్హత సాధించి సిఓఈ సత్తాచాటారు.కళాశాలలో యంపిసి ద్వితీయ సంవత్సరం చదువుచున్న పుల్లూరి దీపక్,నగమళ్ళ గణేష్,గొల్ల బలరాముడు,గడపల సుమేధ్,బత్తుల మధు,బండారి శివమూర్తి లు రెండవదశ ఇంటర్వ్యూకు అర్హత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు.శనివారం విద్యార్థులను కళాశాలలో ప్రిన్సిపాల్ ఐనాల సైదులు అధ్యాపకులతో కలిసి పుష్ప గుచ్చాలతో ఘంగ్మా సన్మానించారు.ఈ సందర్భంగా ఆదిలాబాద్ సంక్షేమ గురుకులాల ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి ఫోన్ ద్వారా విద్యార్థుల క్రుషిని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె.రాజ్ కుమార్,జెవిపి కొక్కుల రాజేశ్వర్,హయ్యర్ ఎడ్యుకేషన్ సెల్ కో ఆర్డినేటర్ అవునూరి రవి,అకడమిక్ కో ఆర్డినేటర్ నాగిని శ్రీరామ వర్మ,అధ్యాపకులు పిన్నింటి కిరణ్,అనుముల అనిరుధ్,చందా లక్ష్మీనారాయణ,ముద్దసాని శోభ,ఆకెనేపల్లి రాజేష్,యండి రఫి, మిట్ట రమేష్,శాతరాజు తిరుపతి,కట్ల రవీందర్,రాకేష్,సమెంధర్,తేజశ్వి తదితరులు పాల్గొన్నారు.


## భూ నిర్వసితులకు ఉద్యోగాలు ఇవ్వాలి



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి జనవరి 20 (వాయిస్ టుడే) :బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు భూ నిర్వసితులకు ఉద్యోగాలు కల్పించాలని మందమర్రి జిఎం కి కాసిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రత్నం ప్రదీప్ వినతిపత్రం అందజేసారు. ఓపెన్ కాస్ట్ లో భూమి కోల్పోయిన వాళ్లకు మాత్రమే ఉద్యోగాలు ఇవ్వాలని అలానే కాసిపేట మండలంలోని సింగరేణికి సంబంధించి రెండు మైనులు, ఓపెన్ కాస్ట్, సోలార్ ఉన్నాయ్.కాని సింగరేణి నుండి తగిన నిధులు రావట్లేదాని సిఎస్ఆర్ నిధుల నుండి కాసిపేట మండలంలో గ్రౌండ్ కు చుట్టూ పెన్షన్,వాటర్ ఫేసిలిటి, లైబ్రరీ అలాగే ఓపెన్ జిమ్ లు కాసిపేట ముత్యంపల్లి లలో ఏర్పాటు చేయాలనీ జనరల్ మేనేజర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## భారత ఆహార సంస్థ(ఎఫ్‌సీఐ)కి రైస్ మిల్లర్ లు ఇవ్వాల్సిన బియ్యం టార్గెట్ నెలాఖరు లోగా పూర్తి అయ్యేలా చూడాలి

### – జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్



కామారెడ్డి బ్యూరో జనవరి 20(వాయిస్ టుడే) జిల్లాలో భారత ఆహార సంస్థ(ఎఫ్‌సీఐ)కి రైస్ మిల్లర్ లు ఇవ్వాల్సిన బియ్యం టార్గెట్ నెలాఖరు లోగా పూర్తి అయ్యేలా చూడాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు.పిట్లం మండలం తిమ్మా నగర్, పిట్లం, బిచ్కుంద లోని రైస్ మిల్లుల ను శనివారం జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మిల్లింగ్లో వెనుకబడిన రైస్ మిల్లుల యజమానులు తక్షణమే తమ లక్ష్యాలను పూర్తి చేయాలని తెలిపారు. లక్ష్యాలు పూర్తి చేయని మిల్లుల యజమానులకు జరిమానాలు విధిస్తామని తెలిపారు. లక్ష్యం పూర్తి చేయని మిల్లులను సీజ్ చేసి యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు ,పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ అభిషేక్ సింగ్, రైస్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలి

### – జిల్లా కలెక్టర్ వి పాటిల్



కామారెడ్డి బ్యూరో జనవరి 20( వాయిస్ టుడే) 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితః వి పాటిల్ అన్నారు.శనివారం కామారెడ్డి పట్టణంలోని హరిజన వాడ బాలికల పాఠశాల లోని పోలింగ్ కేంద్రంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఓటరు నమోదు తీరును స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మను చౌదరితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 913 పోలింగ్ కేంద్రాలలో శని, ఆదివారం నాడు ప్రత్యేక ఓటరు నమోదు నిర్వహిస్తున్నమని అన్నారు. . ఆదివారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్న ఈ ప్రత్యేక క్యాంపులి జనవర్ 1,2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఫారం 6 ద్వారా వారి దరఖాస్తును బిఎల్ఓ లకు అందించాలన్నారు. బి. ఏల్ ఓ ల వద్ద ఫారం 6,7,8 అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.ఓటరుగా జాబితాలో మార్పులు, చేర్పులు,సవరణలు, తొలగింపుకు సంబంధిత ఫారాలలో బి. ఎల్. ఓ లకు సమర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జనార్ధన్, బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.